TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 58 | 11 శుక్రవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

28 లక్షల ఎకరాలు 22-ఏ జాబితా నుండి తొలగింపు

● కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,సెప్టెంబరు 10

రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమ గీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాం పుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ..

ఉద్యోగులకు గుడ్‌న్యూస్...

- డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ...

- ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు
- ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తామని సీఎం హామీ
- పీఆర్‌సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు
- ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు
- ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎం హామీ



ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు.పీఆర్‌సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్ఈఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు.ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్‌సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్ఈఎస్ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.



రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

- రేవంత్ రెడ్డి తన 18 గంటల సమయాన్ని ఆయన సోదరుల కోసం కేటాయిస్తున్నారన్న కేటీఆర్
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి రూ. 200 కోట్ల భూమిని కట్టబెట్టారని ఆరోపణ
- ఈ భూ కుంభకోణంపై ఈడీ, సీబీఐలతో కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ. 200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.

తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

- ఇతర పార్టీల వారికి కూడా మంచి చేసే నాయకుడు తుమ్మల అన్న పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి
- తుమ్మల అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని ప్రశంస
- ఏ సమస్యపై ఫోన్ చేసినా వెంటనే స్పందిస్తారని కితాబు

కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై బీజేపీ శాస నసభ్యులు పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపిం చారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేసే నాయకుడిని, వారి నిబద్ధతను గుర్తించి మెచ్చుకోవడంలో తప్పులేదని వారు స్పష్టం చేశారు. "మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు అత్యంత బాధ్యతా యుతంగా పని చేస్తు న్నారు.



తమిళనాడులో రాష్ట్ర పార్టీగా టీవీకే.. విజయ్ పార్టీకి

ఈసీ అధికారిక గుర్తింపు...

- తమిళగ వెట్రి కళగంకు రాష్ట్ర పార్టీ హోదా కల్పించిన ఈసీ
- విజయ్ పార్టీకి శాశ్వత గుర్తుగా 'విజిల్' కేటాయింపు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు గెలిచిన టీవీకే



ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాష్ట్ర పార్టీగా అధికారిక గుర్తింపునిచ్చింది. పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా 'విజిల్'ను కేటాయిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే కనబరిచిన అద్భుత పనితీరు ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.

డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు..

సిద్ధరామయ్య ఏమన్నారంటే...!

- ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రభుత్వం సరైన దిశలోనే వెళుతోందన్న సిద్ధరామయ్య
- 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం, కేబినెట్‌కు అభినందనలు జిమ్మిక్కుగా అభివర్ణన



కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం సరైన దిశలోనే పయనిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సిద్ధరామయ్య ధీమా వ్యక్తం చేశారు.

ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి



తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు.



TGTEL/26/A5513
వార్త దీపిక

ప్రియాంక గాంధీ ఫేక్ వీడియోలు.. వాటిలో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఆఫీస్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సామాజిక మాధ్యమాల్లో కొన్ని నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. ఈ పరిణామంపై ఆమె కార్యాలయం తీవ్రంగా స్పందిస్తూ ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించిన ఈ వీడియోలను చూసి మోసపోవద్దని స్పష్టం చేసింది. కొన్ని సంస్థలు, పథకాలలో పెట్టుబడులు పెట్టాలని ప్రియాంక గాంధీ స్వయంగా ప్రోత్సహిస్తున్నట్లుగా ఈ నకిలీ వీడియోలను రూపొందించారు. ఇందుకోసం ఆమె ఛాయాచిత్రాలతో పాటు, ఏఐ ద్వారా ఆమె గొంతును (వాయిస్ క్లోనింగ్) అనుకరించారు. ఇవి అచ్చం ఆమె గొంతులాగే ఉండటంతో ప్రజలు నిజమని నమ్మే ప్రమాదం ఉందని ఆమె కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వీడియోలు పూర్తిగా నకిలీవని, మోసపూరితమైనవని ప్రియాంక గాంధీ కార్యాలయం గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. వీటిని నమ్మి ఎవరూ నగదు పెట్టుబడులు పెట్టవద్దని విజ్ఞప్తి చేసింది. అలాగే, ఇటువంటి వీడియోలతో పాటు వచ్చే అనుమానాస్పద లింకులను అస్సలు క్లిక్ చేయవద్దని హెచ్చరించింది. సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి పోస్టులు కనిపిస్తే వెంటనే వాటిని రిపోర్ట్ చేసి, ఆ ఖాతాలను బ్లాక్ చేయాలని ప్రజలకు సూచించింది. డీప్‌ఫేక్ సాంకేతికతను అడ్డుపెట్టుకుని ప్రముఖుల పేర్లతో సాగుతున్న ఆర్థిక మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే ఈ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది.

ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

మొదటిపేజీ తరువాయి

నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు.ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉచిత సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేస్తున్నట్లు భట్టి ప్రకటించారు. అమ్రాబాద్ పరిధిలోని 80 గ్రామాలను పూర్తిస్థాయిలో సోలరైజ్ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అక్కడ స్వతంత్ర 'మైక్రో గ్రిడ్లు' నిర్మించేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. సాధారణ రైతులు, ప్రజలు తమ ఇళ్లు, పొలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా..?

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు తమ కష్టాలను వెళ్లబోసుకుంటున్న వీడియోను సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పంచుకుంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు."కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వచ్చిన అసలైన మార్పు ఇదేనా?" అని కేటీఆర్ తన పోస్టులో ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ఆయన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా వోల్టేజ్, సమయానికి కరెంటు రాకపోవడంతో పొలాలకు నీళ్లు పారక పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

-చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు

(వార్త దీపిక)

:చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. రాష్ట్ర ఐటీ,ఈసీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల సూచన మేరకు గురువారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపిపి కొండ శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీర వనిత మన చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ ధైర్యం, ఆత్మ గౌరవం, పోరాట పటిమ తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తన భూమి కోసం మాత్రమే కాకుండా, తనలాంటి ఎంతోమంది పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె పోరాడారని అన్నారు. అన్యాయం ఎంత పెద్దదైనా, దాని ముందు మన ధైర్యం మరింత పెద్దదిగా ఉండాలి అనే స్ఫూర్తిని తన జీవితంతో చూపించారని అన్నారు.సామాజిక అన్యాయం, దోపిడి, అనచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహానీయురాలని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మ గౌరవాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రతి ఒక్కరు బాధ్యతాన్ని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మ గౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, ఆమె త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



కేటీఆర్, హరీశ్ రావుపై లైంగిక వేధింపుల కేసు

మొదటిపేజీ తరువాయి

నిబంధనల ప్రకారం అలాంటి దుస్తులు, వస్తువులకు అనుమతి లేదని పోలీసులు చెప్పగా, బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడారని మహిళా కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ తమను అవమానకర రీతిలో దూషించారని ఆమె తెలిపారు. హరీశ్‌రావు తన టీ-షర్టును విప్పి ఓ పోలీసు అధికారిపైకి విసిరి, మహిళా సిబ్బంది ముందే అర్ధనగ్నంగా నిలబడ్డారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా అదే విధంగా ప్రవర్తించి, తమకు తీవ్ర ఇబ్బంది కలిగించారని ఫిర్యాదులో వివరించారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి గణపతి మండపం సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉండాలి

-ప్రశాంతమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి -మంథని సీఐ బుద్దే స్వామి

(వార్త దీపిక)

ప్రతి గణపతి మండపం సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని, ప్రశాంతమైన వాతావరణంలో గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని నిర్వాహకులకు మంథని సీఐ బుద్దే స్వామి సూచించారు. గురువారం మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మంథని తహసిల్దార్ అరిఫుద్దీన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎస్సై సందీప్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలు ఏర్పాటు చేసేవారు ఖచ్చితంగా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకొని విద్యుత్ సరఫరా తీసుకోవాలని, మండపాల వద్ద ఫైర్ నివారణ చర్యలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. రెండు బాక్స్ స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని, 10 తర్వాత భజన కార్యక్రమాలు కొనసాగించరాదని సూచించారు. ఎల్లప్పుడు ముగ్గురు స్వచ్ఛంద సేవకులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి గణపతి మండపం సిసి కెమెరా పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. మండపాల వద్ద రాజకీయ నినాదాలు, మద్యం సేవించరాదు, లక్కీ డ్రాలు వంటివి ప్రోత్సహించరాదని వివరించారు. గణపతి నిమర్జనం సమయంలో సూచించిన చెరువులో కార్యక్రమం పూర్తి చేయాల్సి ఉంటుందని వివరించారు. గణపతి నిమజ్జన ఊరేగింపులు డీజే కు అనుమతి లేదని పేర్కొన్నారు.





లక్ష రూపాయల విలువైన వాటర్ ప్లాంట్ అందజేత

(వార్త దీపిక)

కడకట్లలో బీవీకే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్ గోయింకా డిగ్రీ కళాశాలకు బిజెపి నర్సాపురం మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు తన తండ్రి నరిసే వీర్రాజు జ్ఞాపకార్థం లక్ష రూపాయల విలువైన వాటర్ ప్లాంట్‌ను అందజేశారు.విద్యార్థులకు స్వచ్ఛమైన, శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాటర్ ప్లాంట్‌ను కళాశాలకు అందించడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈతకోట తాతాజీ ప్రముఖ వ్యాపారవేత్త నండ్యాల కృష్ణమూర్తి, సుంకవల్లి రామకృష్ణ జిఎంఆర్ విద్యా సంస్థల అధినేత గ్రంధి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి, కళాశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన నరిసే సోమేశ్వరరావును అభినందించారు.

డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు..

సిద్ధరామయ్య ఏమన్నారంటే...!

మొదటిపేజీ తరువాయి

శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు, ఆయన మంత్రివర్గానికి సిద్ధరామయ్య అభినందనలు తెలియజేశారు.విధానసౌధలోని బాంక్వెట్ హాల్‌లో గురువారం నిర్వహించిన 'దృఢ కర్ణాటక సంకల్ప - 100 రోజుల విజయవంతమైన ప్రస్థానం' కార్యక్రమంలో సిద్ధరామయ్య ప్రసంగించారు. 100 రోజుల మైలురాయి అనేది కేవలం వేడుకలకు పరిమితం కాకూడదని, ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందు ఉంచి, బాధ్యతలను ఏ మేరకు నెరవేరుస్తోందో నిరూపించుకోవడానికి ఇదొక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. డీకే శివకుమార్ నేతృత్వంలోని సర్కార్ సరైన మార్గంలోనే సాగుతోందని తాను భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురైనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని సిద్ధరామయ్య గుర్తు చేశారు. ఈ పథకాల కోసం ఏటా సుమారు రూ. 52,000 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆయన వివరించారు. సామాజిక అసమానతలను తొలగించి, అన్ని వర్గాల పేదలకు అండగా నిలవడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇదే తరుణంలో ప్రతిపక్ష బీజేపీ తీరుపై సిద్ధరామయ్య విమర్శలు గుప్పించారు. బీజేపీ చేపట్టిన 'బళ్లారి చలో' పాదయాత్రను కేవలం ఒక రాజకీయ గిమ్మిక్కుగా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై చర్చించకుండా, కేవలం మాజీ మంత్రి నాగేంద్ర రాజీనామా అంశంపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. కరవు సహాయక చర్యల కోసం పూర్తిగా కేంద్రంపైనే ఆధారపడవద్దని, అవసరమైన తాలూకాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని సీఎం శివకుమార్‌కు సూచించారు. పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉండాలని ఆయన కోరారు.

తమిళనాడులో రాష్ట్ర పార్టీగా టీవీకే.. విజయ్ పార్టీకి ఈసీ అధికారిక గుర్తింపు...

మొదటిపేజీ తరువాయి

తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన టీవీకే, మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. రాష్ట్రవ్యాప్తంగా పోలైన ఓట్లలో 34.92 శాతం సాధించి తన సత్తా చాటింది. ఎన్నికల నిబంధనల ప్రకారం, ఒక పార్టీకి రాష్ట్ర పార్టీ హోదా దక్కాలంటే కనీసం 6 శాతం ఓట్లతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలు గెలవాలి లేదా మొత్తం ఓట్లలో 8 శాతం సాధించాలి. టీవీకే ఈ నిబంధనలను సునాయాసంగా అధిగమించి ఈ గుర్తింపును సొంతం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీవీకేకు 'విజిల్'ను ఉమ్మడి గుర్తుగా ఈసీ కేటాయించగా, ఎన్నికల్లో సాధించిన ఘన విజయం నేపథ్యంలో ఇప్పుడు అదే గుర్తునే శాశ్వతంగా ఖరారు చేసింది. తాజా గుర్తింపుతో భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ టీవీకే ఇదే గుర్తుపై పోటీ చేసే అవకాశం లభించింది. తమిళనాడులో ఇప్పటికే గుర్తింపు పొందిన డీఎంకే, ఏఐఏడీఎంకే, సీపీఐ, వీసీకే, నామ్ తమిళర్ కట్చి, డీఎండీకే వంటి పార్టీల సరసన ఇప్పుడు టీవీకే కూడా చేరింది. ఫలితంగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల సంఖ్య ఏడుకు చేరుకుంది. ఈ పరిణామం తమిళ రాజకీయాల్లో టీవీకేను ఒక ప్రధాన శక్తిగా ఆవిష్కరించింది.

తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి

ప్రజా ప్రతినిధులుగా మేము కూడా ఇంతటి ఓపిక, జవాబుదారీతనం ఉన్న మంత్రిని గతంలో చూడలేదు" అని వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఏ సమస్యపై ఫోన్ చేసినా మంత్రి తుమ్మల వెంటనే స్పందిస్తారని... ఆదివారాలు లేదా సెలవు రోజుల్లో కూడా ప్రజా సమస్యలపై అందుబాటులో ఉంటారని తెలిపారు. సమీక్షలు లేదా పనుల్లో ఉండి ఫోన్ తీయలేకపోయినా, వీలైనంత త్వరగా తిరిగి ఆయనే కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు.ప్రజలు లేదా నియోజకవర్గాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళితే ఎంతో ఓపికతో విని, ఆ సమస్య పూర్తయ్యే వరకు అధికారులతో స్వయంగా మాట్లాడతారని పేర్కొన్నారు. పని ఏ దశలో ఉందో, ఎప్పుడు పరిష్కారమవుతుందో కూడా మళ్లీ తిరిగి ఫోన్ చేసి అప్‌డేట్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. శాసనసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పాలనా సమర్థతను, ఓపికను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యేలు సూచించారు.

రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని ఈరోజు ఆయన సందర్శించిన పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు.కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు.నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ఈ భారీ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే తక్షణమే ప్రవర్తన, పత్రాలపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

“మట్టి గణపతే మహా గణపతి”

సంగారెడ్డి బ్యూరో “ సెప్టెంబర్'10'(వార్తా దీపిక న్యూస్)

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ సంగారెడ్డి పట్టణంలో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తోపాజి అనంత కిషన్ గారి బృందం ద్వారా గత 18 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ... పర్యావరణాన్ని కాపాడడం కోసం “మట్టి గణపతే మహా గణపతి” అనే నినాదంతో దాదాపు 5000 మట్టి వినాయకుల ప్రతిమలను సంగారెడ్డి పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేస్తుంది.. ఈ పరంపరలో భాగంగా ఈ సంవత్సరం కూడా 5016 మట్టి వినాయకులను పంపిణీ చేయడానికి సిద్ధం చేసి ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ గావింపబడినది.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి వాసవి ఇల్లు సంస్థ వారు చేస్తున్న ఈ కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లూరి ప్రకాష్, జిల్లా జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీ బండారు యాదగిరి, సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ మ్యాడమ్ రాధాకిషన్, శ్రీ ఆమేటి మహేందర్, కార్యదర్శి శ్రీ కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు శ్రీ నామా భాస్కర్, శ్రీ జూలకంటి మల్లేశం, శ్రీ సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు



సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

జహీరాబాద్ న్యూస్ సెప్టెంబర్ 10 (వార్తా దీపిక)

వీరనారి చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో గౌరవ జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు లిశ్రీ కొనింటి మాణిక్ రావు గారులి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాట్లాడుతూ.. అణచివేతకు ఎదురొడ్డి, ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన తెలంగాణ వీరనారి లిచాకలి ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయంలి అని అన్నారు.ప్రజల హక్కుల కోసం ఆమె చూపిన తెగువ, ధైర్యం, నిబద్ధత నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లిజహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఖీవీజూ చైర్మన్ సత్యం ముదిరాజ్, సర్పంచ్



దాసరి మచ్చేందర్, రాజేందర్ రెడ్డి, మూర్తుజా, నిజాం, శివకుమార్, బీఆర్ఎస్వీ అధ్యక్షులు రాకేష్, ఫయాజ్, చిన్నలి తదితరులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణుల నివాళులు

సంగారెడ్డి బ్యూరో సెప్టెంబర్,10 (వార్త దీపిక)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, విజేందర్ రెడ్డి, వేణుగోపాలస్వామి, కౌన్సిలర్లు పొన్న రాజేందర్ రెడ్డి, లాడే మల్లేశం, నవీన్, నాయకులు విఠల్, కసిని శ్రీకాంత్, విష్ణువర్ధన్, మోహన్, అజీమ్, శ్రవణ్ రెడ్డి, లాడే బాలు, శరత్, రవి, సంగమేష్, ఆంజనేయులు, గురు, మహేందర్



తదితరులు పాల్గొన్నారు.

స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని డీసీఎం ఢీ కొట్టింది

తాండూర్ ప్రతినిధి' సెప్టెంబర్'. 10 (వార్తా దీపిక న్యూస్)

తాండూర్ మండల్ అంతారం సమీపంలో స్కూటీపై వెళ్తుండగా ప్రమాద వశాతు డీసీఎంను ఢీకొనడం జరిగింది, ఒక వృత్తి చెందిరు,ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది వారికి స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు.వృత్తుడు ఎన్టీఆర్ కాలనీకి చెందిన వారుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

(వార్తా దీపిక)

ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ వివిధ విభాగాలను, ఆసుపత్రి మౌలిక వసతులను పరిశీలించారు. క్యాజువాలిటీ, ఎంఆర్ఐ, ల్యాబ్, రిజిస్ట్రేషన్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటును పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో డంప్ యార్డ్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం, డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసి నాణ్యత పాటించాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న 140 పడకల సామర్థ్యాన్ని 230 పడకలకు పెంచేందుకు అవసరమైన భవనాలు, వైద్య పరికరాలు, సిబ్బంది తదితర వనరులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రం వద్ద రోగులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో కూర్చునేలా షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. రోగులు, వారి సహాయకుల వాహనాల కోసం ప్రధాన గేటు ఎడమ వైపున పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అదనంగా మరో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.వైద్య పరికరాల టెండర్ ప్రక్రియ, అంబులెన్స్‌ల మరమ్మతులు, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సిబ్బంది నియామకం తదితర అంశాలను సమీక్షించి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం తగదని, ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది హాజరు శాతం తక్కువగా ఉండటం, విధులకు సమయానికి హాజరు కాకపోవడంపై శానిటేషన్ సూపర్వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు .సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరై సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం కొనసాగితే 10 రోజుల వ్యవధిలో పరిస్థితిని మెరుగుపరచకపోతే విధుల నుంచి తొలగించే చర్యలు చేపడతామని హెచ్చరించారు. విధులకు హాజరైన రోజులకు మాత్రమే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన 20 ప్రధాన అంశాలపై సమగ్రంగా చర్చించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రత్నం, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఎన్‌పీడీసీఎల్ డీఈ పాపిరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ దివ్య, అసిస్టెంట్ డైరెక్టర్ యాదగిరి, ఆర్ఎంఓ డాక్టర్ రాజేష్, టీజీఎంఐడీసీ అధికారులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు మట్టి వినాయక విగ్రహం అందజేత

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్, 10 (వార్తా దీపిక న్యూస్)

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు బీఆర్ఎస్వీ నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రజలు కూడా మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని వారు సూచించారు.మట్టి వినాయక విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అఖిల్ పేర్కొన్నారు. .ఈ సందర్భంగా ఎస్పీ మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను అభినందించారు.
కార్యక్రమంలో అసద్,అద్నాన్, సబీల్ తదితరులు ఉన్నారు



ఎస్ ఐ ఆర్ హిరింగ్ ప్రోగ్రాంలో సర్పంచ్ పాటి మల్లేశ్వరి సంగన్న

సంగారెడ్డి బ్యూరో సెప్టెంబర్, 10(వార్తా దీపిక)

మునిపల్లి మండలం బొడిశెట్టిపల్లి గ్రామంలో ని ఎస్ ఐ ఆర్ హిరింగ్ ప్రోగ్రాంలో సర్పంచ్ పాటి మల్లేశ్వరి సంగన్న ఉప సర్పంచ్ కుమ్మరి బస్వరాజ్ గ్రామ సెక్రెటరీ శ్వేత గ్రామ జిపిఓ చాపల రాజు సూపర్వైజర్ అంజన్ కుమార్ జిపిఓలు శివరాజ్ చంద్రప్రకాష్ బి ఎల్ ఓ సుమలత వార్డు మెంబర్ శ్రీకాంత్ పాల్గొన్నారు ప్రోగ్రామ్ను ఉద్దేశించి ఉప సర్పంచ్ కుమ్మరి బస్వరాజ్ మాట్లాడుతూ గ్రామంలోని ఓటర్లకు ఇచ్చిన నోటీసులు ప్రతి ఒక్కరు డి ఎల్ ఓ కు తిరిగి తమ గుర్తింపు కార్డుతో వచ్చి అందజేయాలని కోరారు

బిఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం..

బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్.

(వార్తా దీపిక)



రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తారని భయంతో ముందస్తు అరెస్టు తెల్లవారుజామున నాలుగు గంటలకి బిఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్ తరలించారని బిఆర్ఎస్వీ జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ తీవ్రంగా మండిపడ్డారు .బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు కాని ఎమ్మెల్యే కానీ ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకపోయినా బిఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య, రేవంత్ రెడ్డి పరిపాలన చేతకాక ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నొక్కడం అరెస్టు చేయడం అంటే పిరికిపంద చర్యే అన్నారు.విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగభృతి, రెండు లక్షల ఉద్యోగాలు, ఇంటర్ పాస్ అయితే 10,000, డిగ్రీ పాస్ అయితే 20,,000, కేటగిరీని బట్టి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, అలాగే అన్ని వర్గాల ప్రజలకు మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 100 రోజులలో నెరవేరుస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి1000 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ప్రభుత్వం ఫెయిల్ అయిందని,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,అరెస్టు చేసి ప్రతిపక్ష హోదాను ఉద్యమాలను అణచివేయలేరని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు గాని తెలంగాణలో తిరగనివ్వకుండా చేస్తామని,హామీలు నెరవేరే వరకు మా పోరాటం ఆగదని కొమ్ము నరేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కొమ్ము నరేష్, నల్లగాశ హరీష్, తదితరులు పాల్గొన్నారు...



TGTEL/26/A5513
వార్త దీపిక

నేటి నుండి భాద్రపద మాసం ప్రారంభం

-దేవతా పూజలకు, పితృదేవతల పూజకు కూడా ఉత్కృష్టమైన మాసం భాద్రపద మాసం - చాంద్రమానం ప్రకారం భాద్రపద మాసం ఆరవమాసం

(వార్త దీపిక)



దేవతా పూజలకు, పితృదేవతల పూజకు కూడా ఉత్కృష్టమైన మాసం 'భాద్రపద మాసం'చాంద్రమానం ప్రకరం భాద్రపద మాసం ఆరవమాసం. ఈ మాసంలోని పూర్ణిమ తిథినాడు చంద్రుడు పూర్వాభాద్ర నక్షత్రం సమీపంలోగాని, ఉత్తరాభాద్ర నక్షత్రం సమీపంలోగానీ ఉండడంవల్ల ఈ మాసానికి 'భాద్రపద మాసం' అనే పేరు ఏర్పడింది.ఈ మాసం లో ఒంటి పూట భోజనం చేస్తే ధన సమృద్ధి ఆరోగ్యం ప్రాప్తిస్తాయి. ఉప్పు మరియు బెల్లం దానాలు కూడా ఈ మాసం లో విశేష ఫలితాన్నిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కొన్ని ప్రదేశాలలో స్త్రీలు భాద్రపద శుక్ల తదియ రోజున హరితాళిక వ్రతం ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించి, ఉపవాసం జాగరణ చేస్తారు. ఈ వ్రతాన్ని భక్తి శ్రద్దలతో ఆచరిస్తే కష్టాలు తొలగి, అష్టైశ్వర్యాలతో తులతూగుతారు.భాద్రపద శుద్ధ చవితి నాడు ఆది దేవుడైన వినాయక ఆవిర్భావం జరిగిన రోజు, ఈ రోజున గణపతి పూజ ఉపవాసం వంటివి విశేష ఫలితాన్నిస్తాయి. ఈ పండుగ ఆదివారం రోజు కాని, మంగళవారం రోజు కాని రావడం మరింత విశేషాన్ని సంతరించుకొంటుంది. భాద్రపద శుద్ధ పంచమి నాడు ఋషి పంచమి జరుపుకొంటారు. ఇది కేవలం ఆడవారికి సంబంధించిన ప్రాయోశ్చితాత్మకమైన వ్రతం. ఈ వ్రతం చేయడం వలన స్త్రీలు ఋతుస్రావ సమయం లో చేసిన పాపాలన్నీ తొలగి పుణ్య ఫలితం లభిస్తుంది అని భవిష్యపురాణం లో చెప్పబడింది. ఈ వ్రతం లో ముఖ్యంగా ఆచరించవలసినది, బ్రహ్మాణుడికి అరటి పళ్ళు, నెయ్యి, పంచదార, దక్షిణ ఇవ్వాలి. ఒంటి పూట భోజనం చేయాలి. అంతే గాక ఆ భోజనం ధాన్యం, పాలు, పెరుగు, ఉప్పు, పంచాదారలతో తయారుచేయకుండా ఉండాలి. పళ్ళని స్వీకరించడం శ్రేయస్కరం.బౌద్ద జయంతి ని కూడా ఈ రోజునే జరుపుకొంటారు. బుద్దుని భోధనలు మానవుని ధర్మబద్దమైన, పవిత్రమైన జీవనానికి వెలుగు బాట వేసాయి. ప్రపంచం లోని ధర్మమతస్తాపనకు బుద్దుడు అత్యున్నత స్థానం వహించాడనే విషయంలో ఏమాత్రం భేదాభిప్రాయాలు లేవు.భాద్రపద శుద్ద షష్ఠి /సూర్య షష్ఠి, సప్తమి కలసిన షష్ఠి సూర్యునికి ప్రీతికరం, ఈరోజున సూర్యుడిని ఆవుపాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రం తో ప్రాశనం చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలం కంటే ఎక్కువ ఫలం కలుగుతుందని శాస్త్రం లో చెప్పబడింది. షష్ఠి తో కూడిన సప్తమి ఉంటే కనుక సుబ్రహ్మణ్య స్వామి ని పూజిస్తే ఎటువంటి పాతకాలైన నశిస్తాయి.భాద్రపద శుద్ద అష్టమి నాడు కేదారవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని సంప్రదాయ సిద్దం గా ఆచరిస్తుంటారు. భాద్రపద శుద్ద దశమి నాడు దశావతార వ్రతం ఆచరించడం, దేవ, ఋషి, పితరులకు తర్పణాలు చేయడం ముఖ్యమైన విధులు. భాద్రపద శుద్ద ఏకాదశి, దీన్నే పద్మ పరివర్తన ఏకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి రోజున పాల సముద్రం లో శేషతల్పం పై శయనించిన శ్రీమహావిష్ణువు, ఈ ఏకాదశి రోజున ప్రక్కకు పొర్లి పరివర్తనం చెందుతాడు, అందుకే దీన్ని పరివర్తన ఏకాదశి అంటారు ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే కరువు కాటకాలు తొలగి పోతాయి, ముఖ్యం గా సంధ్యాసమయం లో శ్రీ మహా విష్ణువు ని పూజిస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. భాద్రపద శుద్ద ద్వాదశి వామన జయంతి గా చెప్పబడింది, ఈ రోజున వామనున్ని ఆరాదిస్తే అన్ని విషయాలలోనూ విజయం లభిస్తుంది. ముఖ్యంగా ఈ రోజున బ్రాహ్మణులకు పెరుగును దానం చేస్తే మంచి ఫలితాలని పొందవచ్చు.భాద్రపద మాసం లో శుద్ద చతుర్దశి నాడు అనంత పద్మనాభ చతుర్దశి అంటారు. శేషతల్పసాయిగా నాభికమలం తో శ్రీమహాలక్ష్మి సమేతుడైన శ్రీమహావిష్ణువు ని పూజించి, వ్రతమాచరిస్తే దారిద్ర భాధలు తొలగి ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది.భాద్రపద పూర్ణిమ రోజు ఉమామహేశ్వర వ్రతం జరుపుకొంటారు, భక్తి శ్రద్దలతో ఈ వ్రతాన్ని ఆచరిస్తే సుఖశాంతులతో పాటు అష్టైశ్వర్యాలు ప్రాప్తిస్తాయి.భాద్రపద పూర్ణిమ తో మహాలయపక్షం ఆరంభమవుతుంది, అమావాస్య వరకు గల ఈ కాలాన్ని పితృ పక్షం అని కూడా అంటారు. మృతులైన పితరులకు, పూర్వీకులకు తప్పనిసరిగా తర్పణలివ్వాలి. శ్రాద్దాన్ని యధాశక్తి గా ఈ దినాలలో చేయాలి.భాద్రపద బహుళ తదియ ని ఉండ్రాళ్ళ తద్దేగా చెప్పబడింది. ఇది స్త్రీలు చేసుకొనే పండుగ, ముఖ్యంగా కన్నె పిల్లలు గౌరీ దేవిని పూజించి, ఉండ్రాళ్ళను నివేదిస్తే మంచి భర్త వస్తాడని చెప్పబడింది. స్త్రీలకు అయిదవతనం వృద్ధి చెందుతుంది.భాద్రపద కృష్ణ ఏకాదశి అజ ఏకాదశి దీన్ని ధర్మప్రభ ఏకాదశి అని కూడా అంటారు. ఈ రోజు ఏకాదశి వ్రతమాచరించి నూనె గింజలను దానం చేస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చు.భాద్రపద కృష్ణ అమావాస్య మహాలయమావాస్య, ఈ రోజున పితృ తర్పణాలు, దానధర్మాలు చేయడం ఆచారం.

నూతనంగా నియమితులైన కాంగ్రెస్ నాయకులకు జగ్గారెడ్డి సన్మానం

సంగారెడ్డి,బ్యూరో, సెప్టెంబర్, 10 (వార్త దీపిక)

సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులైన మహేందర్ రెడ్డి మరియు సంగారెడ్డి పట్టణ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన రాజులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జగ్గారెడ్డి గారు సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు రవి నాయక్, కిరణ్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, బొంగుల రవి తదితరులు పాల్గొన్నారు.





పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ ఎల్గోయి ప్రభాకర్

హైదరాబాద్, బ్యూరో,సెప్టెంబర్ 10:(వార్త దీపిక)

పాలకుర్తి ఎమ్మెల్యే ఎం.యశస్విని రెడ్డిని జర్నలిస్ట్ యువనేత, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎల్గోయి ప్రభాకర్, హౌసింగ్ రిటైర్డ్ డీఈఈ సతీష్ తివారి గురువారం హైదరాబాద్ లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. రాజకీయ అంశాలు, సంక్షేమం, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.



సాయి బాబా స్వర్ణ సింహాసనానికి రూ.లక్ష విరాళం

వృక్ష మిత్ర, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డా. గోళ్ళ భూపతి రావు దాతృత్వం

(వార్త దీపిక)

భద్రాచలం పట్టణాన్ని హరిత భద్రాద్రిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో గత 15 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు, వృక్ష మిత్ర రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డా. గోళ్ళ భూపతి రావు మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తన చిన్ననాట స్థాపించిన సాయి బాబా ఆలయంలో స్వామివారి స్వర్ణ సింహాసనం తయారీ నిమిత్తం గోళ్ళ భూపతి రావు--మంజుల రాణి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు .భద్రాచలం పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు తన బృందంతో కలిసి డా. గోళ్ళ భూపతి రావు చేస్తున్న కృషికి పలువురు అభినందనలు తెలిపారు. భద్రాచలం హరిత వాతావరణానికి ఆయన పట్టుదల, పర్యావరణంపై ఉన్న నిబద్ధత ప్రధాన కారణమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం, మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలను ఆయన నిరంతరం నిర్వహిస్తున్నారు.అంతేకాకుండా భద్రాచలంలోని పలు దేవాలయాలకు ఆయన కుటుంబ సభ్యులు సైతం విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో భాగస్వాములవుతున్నారు. ఆయన కుమారుడు డాక్టర్ గోళ్ళ వరుణ్ కుమార్, ఎం.డి., యు.ఎస్.ఏ. కూడా దేవాలయాలకు విరాళాలు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొంత భాగాన్ని పేదలు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడానికి కేటాయించాలని సూచించారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. తాను చేపడుతున్న సమాజ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని, పర్యావరణ పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందువరుసలో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ, చారుగుళ్ల సుబ్బారావు, కోశాధికారి వెంకటేశ్వరరావు, కడలి నాగరాజు, ఆలయ అర్చకులు రామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

కంఫర్ట్ గ్రామర్ స్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానం

(వార్త దీపిక)

.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్, కూనారం రోడ్ లో ట్రస్మ – తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్, పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ట్రస్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు అబ్బు. కేశవ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానిక ట్రామా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, కోటా ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ డి. అంజి రెడ్డి, ఎం ఈ ఓ టి. సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ . బుచ్చి రెడ్డి, కోశాధికారి పాశం. ఓదెలు యాదవ్ హాజరై ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కంఫర్ట్ గ్రామర్ స్కూల్ కు అరుదైన గౌరవం దక్కింది. పాఠశాలను అత్యుత్తమ ప్రమాణాలతో నడుపుతూ, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తున్నందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ సౌమ్య వినయ్ కి "ఉత్తమ కరస్పాండెంట్ ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు వరించింది. అలాగే అదే పాఠశాలలో ఎంతో అంకితభావంతో విద్యార్థులకు సులభ రీతిలో పాఠాలు బోధిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయురాలు సంధ్య టీచర్ కి "ఉత్తమ ఉపాధ్యాయురాలు" అవార్డు లభించింది.అవార్డు రావడం పట్ల ఈ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపక బృందం ,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



బీసీ మహిళలు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

-సెప్టెంబర్ 15లోగా దరఖాస్తులు చేసుకోవాలి -మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి

(వార్త దీపిక)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అవలు చేస్తున్న ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం ద్వారా అర్హులైన వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీతో అందించేందుకు చర్యలు చేపట్టిందని మంథని ఎంపీడీవో కంకణాల శ్రీజా రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీజా రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తుదారు బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళ అయి ఉండాలన్నారు. అత్యంత పేదలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు అనాథలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, తెల్ల రేషన్ కార్డు / ఫుడ్ సెక్యూరిటీ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. అవి లేని పక్షంలో ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలని వార్షిక కుటుంబ ఆదాయం: గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలకు మించరాదన్నారు. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని నివాస ధృవీకరణకు ఆధార్ లేదా ఓటరు గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక కుటుంబానికి ఒక యూనిట్ మాత్రమే మంజూరు చేయబడుతుందని,కుట్టు వృత్తిలో నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత ఉండటం ఉత్తమం. దరఖాస్తులు అధికంగా వచ్చిన పక్షంలో కనీసం 5వ తరగతి ఉత్తీర్ణతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు మేరా / మేరు కమ్యూనిటీకి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఈనెల 15 దరఖాస్తులకు చివరి తేదీ అని దరఖాస్తులను వెబ్‌సైట్‌లో ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోని మంథనిలోని ఎంపీడీవో కార్యాలయంలో పత్రాలను



భూపాలపల్లిలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ.

(వార్త దీపిక)

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అంబేద్కర్ చౌక్, బస్ స్టాండ్ ప్రాంతంలో గురువారం ట్రాఫిక్ ఎస్ఐ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి డా.శ్రీకాంత్ సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఓపీ విగ్రహాలకు బదులు భూపాలపల్లిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి డా.శ్రీకాంత్ గారు విద్యార్థులకు పర్యావరణ హిత మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు 500 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

వినాయక చవితి వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

డీజే, సౌండ్ బాక్స్ నిర్వాహకులకు పోలీసుల అవగాహన

(వార్త దీపిక)

రానున్న వినాయక చవితి పండుగ, నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని కొత్తపల్లి పోలీసులు డీజేలు, సౌండ్ బాక్సులు నిర్వహించే నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సమయంలో డీజేలు, సౌండ్ బాక్సుల వినియోగం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.నిబంధనలను ఉల్లంఘించి అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. వినాయక చవితి, నిమజ్జనం సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనంతరం డీజే, సౌండ్ బాక్సుల నిర్వాహకులను ఎమ్మార్వో సమక్షంలో బాండ్ ఓవర్ చేశారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ .ఱ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984